ఈనాడు
హనుమకొండ
మంగళవారం జనవరి 30, 2024 7

# ప్రతిభ కనబరిచిన డీపీఎస్ విద్యార్థులు



బహుమతులు సాధించిన విద్యార్థులతో రవికిరణ్ రెడ్డి

**ధర్మసాగర్, న్యూస్‌టుడే:** గణతంత్ర వేడుకల్లో భాగంగా కాజీపేట సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన సాంస్కృతిక నృత్య పోటీలల్లో దిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో బహుమతులను సాధించారు. క్లాసికల్ కూచిపూడి విభాగంలో ఏ. శోక ద్వితీయ స్థానం, క్లాసికల్ భరతనాట్యం విభాగంలో సనయ కృతి ద్వితీయ స్థానం సాధించారు. పాఠశాల ఛైర్మన్ రవికిరణ్‌రెడ్డి వారిని అభినందించారు.



ఆంధ్రజ్యోతి HANUMAKONDA CITY
మంగళవారం 30 జనవరి 2024
హనుమకొండ సిటీ
• హనుమకొండ • కాజీపేట • హసన్‌పర్తి • ఐనవోలు • ధర్మసాగర్ • వేలేరు
8

# డీపీఎస్ విద్యార్థుల ప్రతిభ

ధర్మసాగర్, జనవరి 29: 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్ కాజీపేట ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక, నృత్య పోటీలలో పెద్దపెండ్యాల ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఆ పాఠశాల ఛైర్మన్ రవికిరణ్‌రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. క్లాసికల్, కూచిపూడి విభాగంలో ఎ. శ్లోక ద్వితీయ స్థానాన్ని, భారత నాట్యం విభాగంలో సనయ కృతి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగ గెలుపొందిన విద్యార్థులను  ఛైర్మన్ రవికిరణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మంజుమోల్ శివశంకర్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, డ్యాన్స్ టీచర్ శ్రీదివ్య  అభినందించారు.



నృత్యం, సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ఛైర్మన్ రవికిరణ్‌రెడ్డి